www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 1 డిసెంబర్ 2022
5
తిరుపతి



సిఎంకు స్వాగతం, వీడ్కోలు



ప్రజాశక్తి - రేణిగుంట

'విద్యాదీవెన' ను విద్యార్థుల తల్లుల ఖాతాలో వేసేందుకు అన్నమయ్య జిల్లా మదనపల్లికి విచ్చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి రేణిగుంట విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం, వీడ్కోలు లభించింది. విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో సిఎం మదనపల్లికి బయల్దేరి వెళ్లారు. ఉదయం 10.10 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణతో కలిసి ఘన స్వాగతం లభించింది. మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఎంపి మద్దెల గురుమూర్తి, కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి, జేసీ డికె బాలాజీ, పాల్గొన్నారు.



పట్టుబడిన ఎర్రచందనం కూలీలు

రూ.2కోట్ల విలువైన ఎర్రచందనం స్వాధీనం

- సినీఫక్కీలో 21 కిలోమీటర్లు వెంబడించిన పోలీసులు
- 44 మంది కూలీలు అరెస్టు, భారీగా దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

బుధవారం రెండు కోట్ల విలువైన ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి చెప్పారు. సినీఫక్కీలో 21 కిలోమీటర్లు పోలీసులు వెంబడించి 44 మంది కూలీలను అరెస్టు చేశారని తెలిపారు. తిరుపతిలో విలేకరుల సమావేశంలో ఎస్‌పి మాట్లాడుతూ మంగళవారం ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతున్నట్లు ఖచ్చితమైన సమాచారం రావడంతో చెన్నయ్ హైవేపై తనిఖీలు చేశామన్నారు. అదనపు ఎస్‌పి కులశేఖర్, పుత్తూరు డిఎస్‌పి రామరాజు ఆధ్వర్యంలో సిఐలు సురేష్‌కుమార్, తులసిరామ్ సిబ్బందితో వెళ్లి శివశక్తి రాజస్థాన్ దాబా వద్ద సాయంత్రం దాదాపు ఐదు గంటలకు వాహనాల తనిఖీ చేపట్టారు. అదే సమయంలో తిరుపతి వైపు నుంచి చెన్నయ్ వైపు ఒక మారుతి సుజుకి షిఫ్ట్ కారుతో పాటు రెండు లారీలు అతి వేగంగా ఒకదాని వెంట ఒకటి వస్తూ కనిపించాయి. అప్రమత్తమైన పోలీసులు వాటిని ఆపగా వేగంగా పారిపోయేందుకు ప్రయత్నించాయి. దీంతో దాదాపు 21 కిలోమీటర్ల వరకు అక్రమ రవాణా వాహనాలను పోలీసులు సినీఫక్కీలో వెంబడించి చేజింగ్ చేసి పట్టుకున్నారు. ఈ ప్రయత్నంలో కొందరు కూలీలు పోలీసులపై దాడిచేసి పారిపోయే ప్రయత్నం చేశారు. సిబ్బంది చాకచక్యంగా వాహనాల డ్రైవర్‌తో




పాటు 44 మంది కూలీలను పట్టుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరు ప్రధాన ముద్దాయిలు పారిపోయారు. వీరిని త్వరలో పట్టుకుంటామన్నారు. పట్టుబడినవారంతా కూలీలేనని చెప్పారు. వీరంతా తమిళనాడు రాష్ట్రం తిరువన్నామలై, క్రిష్ణగిరి, తిరుపత్తూరు పరిసర ప్రాంతాలకు చెందిన వారని తెలిపారు. పారిపోయిన ప్రధాన ముద్దాయిలు చెట్లను నరికి బెంగుళూరులోని బడా స్మగ్లర్లకు దుంగలను సరఫరా చేసేవారని విచారణలో తేలిందన్నారు. సొత్తును స్వాధీన పరచుకోవడంలో ప్రతిభ చూపిన పుత్తూరు డిఎస్‌పి రామరాజు, భాకరాపేట సిఐ తులసిరాం, పుత్తూరు రూరల్ సిఐ సురేష్‌కుమార్, వడమాలపేట ఎస్ఐ రామాంజనేయులు, నారాయణవనం ఎస్ఐ పరమేష్ నాయక్, ఎస్ఆర్ పురం ఎస్ఐ సునీల్, పుత్తూరు అర్బన్ ఎస్ఐ వెంకట మోహన్, తిరుపతి ఆర్ఎస్ఐ సుబ్బరాజులను ఎస్‌పి అభినందించి రివార్డులను ప్రకటించారు.

శ్రీవారి ఆనంద నిలయానికి బంగారు తాపడం

ప్రజాశక్తి - తిరుమల

ఫిబ్రవరి 23న బాలాలయం చేపట్టి, శ్రీవారి ఆనంద నిలయానికి బంగారు తాపడం పనులను చేపడతామని టిటిడి వెల్లడించింది. బుధవారం తిరుమల అన్నమయ్య భవనంలో పాలక మండలి సమావేశం ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ 1957-58లో శ్రీవారి ఆనంద నిలయానికి బంగారు తాపడం చేశారని, అప్పట్లో ఏ విధంగా అయితే పనులు చేపట్టారో ఇపుడూ అలాగే నిర్వహిస్తామన్నారు. జనవరి 2న వైకుంఠ ఏకాదశి సందర్భంగా పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలు స్థానికులకు ప్రాధాన్యత ఇచ్చి కొనసాగిస్తామన్నారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా నిర్మించదలచిన ఆలయాలు పెండింగ్‌లో ఉన్నాయని, త్వరితగిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గురువారం ఉదయం నుంచి విఐపి బ్రేక్ దర్శన సమయాల్లో మార్పు ఉంటుందని, ఉదయం 7.30 నుంచి 8 గంటల మధ్య దర్శనం ఉంటుందన్నారు. రెండో ఘాట్‌రోడ్డులో రక్షణ గోడ నిర్మాణానికి 9 కోట్లు కేటాయించామన్నారు. బాలాజీ నగర్‌లో అభివృద్ధి పనులకు రూ.3.70 కోట్లు కేటాయించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. జమ్మూలో శ్రీవారి

త్వరలోనే పనులు చేపట్టేందుకు టిటిడి నిర్ణయం
ఫిబ్రవరి 23న బాలాలయం ఏర్పాటు
ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల పెంపుకు కమిటీ



విరాళంగా ఇచ్చిన సైకిల్‌పై ఛైర్మన్ విహారం

ఆలయ నిర్మాణం రెండు నెలల్లో పూర్తవుతుందని, సౌకర్యాల కల్పనకు 7 కోట్లు కేటాయించామన్నారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధికి రూ.3.75 కోట్లు కేటాయించామన్నారు. టిటిడి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సేవకు తగిన విధంగా జీతాలు పెంచాలని నిర్ణయించామని, త్వరలోనే కమిటీ వేస్తున్నట్లు చెప్పారు.

లడ్డూ కౌంటర్ వివాదంపై టిటిడి ఈవో స్పందన

లడ్డూ కౌంటర్‌లో కెవిఎం సంస్థ అవకతవకలకు పాల్పడినటుల గుర్తించామని, ఆరు నెలలుగా నిఘా పెట్టామని ఈవో ఎవి ధర్మారెడ్డి తెలిపారు. అవకతవకలకు పాల్పడిన ఏడుగురిపై కేసులు పెట్టామన్నారు. ఈ సంస్థకు పలుమార్లు నోటీసులు ఇచ్చామని, సిబ్బంది విధులు బహిష్కరించి టిటిడిని బ్లాక్‌మెయిల్ చేశారన్నారు. వారిని తొలగించి టిటిడి ఉద్యోగులతో లడ్డూల జారీ ప్రారంభించామన్నారు. త్వరలోనే సిబ్బందిని నియమిస్తామన్నారు.

టిటిడి ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానం

టిటిడి ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటి అభ్యర్థన మేరకు టిటిడి ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానాన్ని 14వేలు ఇవ్వాలని పాలక మండలి నిర్ణయించినందుకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. టిటిడి ఉద్యోగుల ట్యూషన్ రీయింబర్స్‌మెంట్ గతంలో ఉన్నదాన్ని కొనసాగిస్తున్నందుకు పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి, ఈవో ధర్మారెడ్డికి, ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

గురజాడ ఆశయాలను కొనసాగిద్దాం

ప్రజాశక్తి - క్యాంపస్

ఆధునిక స్త్రీ చరిత్రను తిరగరాస్తుందని గురజాడ 100 సంవత్సరాల క్రితం చెప్పారని శ్రీ పద్మావతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భువనేశ్వరి దేవి పేర్కొన్నారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం, సాహితీ స్రవంతి, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో గురజాడ అప్పారావు వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి, తెలుగు భాష ఉద్యమ సమితి జిల్లా అధ్యక్షులు శ్రీదేవి, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పి సాయి లక్ష్మి, సాహితీ స్రవంతి కన్వీనర్ ఓ వెంకటరమణ, డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయచంద్ర మాట్లాడుతూ గురజాడ గొప్ప దార్శనికుడు, సంఘసంస్కర్త, దేశభక్తుడు, అన్నింటికీ మించి వంద సంవత్సరాల క్రితమే ఆధునిక స్త్రీ చరిత్ర తిరగరాస్తుందని చెప్పారన్నారు. ఆయన రచనలు ఆనాటి సమాజంలోని సాంఘిక దురాచారాలను రూపుమాపబడ్డాయని వివరించారు. ఆయన రాసి పెట్టుకున్న సౌదామిని నవలలో సామూహిక వంటశాలలు ఏర్పాటు కావాలని, స్త్రీలు సమాజంలో భాగస్వామ్యం కావాలని ఆశించారని, వాటి ఫలితంగానే నేడు స్త్రీలు అన్ని రంగాల్లోనూ ముందుకు వెళ్తున్నారని తెలియజేశారు. అలాంటి అభ్యుదయ కవి పేరుతో ఇచ్చే అవార్డును స్త్రీలను తన భర్త స్నానానంతరం విడిచి పెట్టే తుండుగొడ్డ భార్య ఉతకాలని స్త్రీలను వెనక్కు నెట్టే ప్రవచనాలు చేసే చాగంటికి ఇవ్వడం సరైంది కాదని నిరసించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం నరేంద్ర, ఐద్వాజిల్లా అధ్యక్షురాలు ఎం.జయంతి, జానపద కళాకారులు, రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్రావు, డివైఎఫ్ఐ నాయకులు సురేష్, చరణ్ పాల్గొన్నారు.



5న మహిళా వర్సిటీకి రాష్ట్రపతి రాక

ప్రజాశక్తి - క్యాంపస్

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్ 5న తిరుపతి, తిరుమల, ఏర్పేడులలో పర్యటించనున్నారు. తిరుపతి శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించనున్నారని కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం ఇందిర ప్రియదర్శిని ఆడిటోరియంలో చేపట్టాల్సిన ఏర్పాట్లను ఏజేసీ డికె బాలాజీ, ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డి, విశ్వ విద్యాలయ వీసీ డి.జమున, ఆర్డీవో కనక నరసారెడ్డిలతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఆడిటోరియం వెలుపల మహిళా సాధికారత స్టాల్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ మమత, డిఆర్‌డిఎ పీడీ జ్యోతి, మెప్మా రాధమ్మ పాల్గొన్నారు.

తిరుపతి మునిసిపల్ డిసిపిగా దేవి కుమారి



తిరుపతి టౌన్ : తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ సిటీ ప్లానర్ గా దేవి కుమారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత కమిషనర్ అనుపమ అంజలిని కలిసారు. అనంతపురంలో రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ టౌన్ ప్లానింగ్ గా విధులు నిర్వహిస్తున్న దేవి కుమారి బదిలీపై తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిసిపిగా వచ్చారు. గతంలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిసిపిగా పని చేసిన అనుభవంతో టౌన్ ప్లానింగ్ విభాగాన్ని పటిష్టం చేసి తిరుపతి అభివద్ధికి కషి చేస్తానని దేవి కుమారి తెలిపారు.

రోడ్డు విస్తరణ పనులు పరిశీలన

తిరుపతి టౌన్ : కొర్లగుంట ప్రధాన రోడ్డులో జరుగుతున్న విస్తరణ పనులను తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అనుపమ అంజలి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ అనుపమ తగు సూచనలు చేస్తూ 195 ఇండ్లకు గాను పెండింగులో వున్న మరో 10 ఇండ్లను తొలగిస్తే రహదారి విస్తరణకు మార్గం సులువవుతుందనే విషయాన్ని ప్రస్తావిస్తూ వెంటనే తగు చర్యలు తీసుకోవాలన్నారు. మరో 36 టిడిఆర్ బాండ్లను ఇవ్వాల్సి వుండడాన్ని తెలుసుకున్న కమిషనర్ స్పందిస్తూ ఆ దిశగా దష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అనుపమ అంజలితో బాటు కార్పొరేటర్ అమరనాథ్ రెడ్డి, డిప్యూటీ సిటీ ప్లానర్ దేవి కుమారి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూ ఉపకులపతికి సన్మానం

క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య కోనపల్లి రాజారెడ్డి రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా వర్శిటీ విశ్రాంత అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. సంఘం అధ్యక్షులు ఆచార్య అళహరి పాపారావు మాట్లాడుతూ వర్శిటీ అభివద్ధికి ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి చేసిన కషి మరువలేనిదని కొనియాడారు. ఈ రెండేళ్ల కాలంలో విశ్వవిద్యాలయం ఎంతో ప్రగతి సాధించిందని కితాబిచ్చారు. భవిష్యత్తులో ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి సారధ్యంలో విశ్వవిద్యాలయం నాక్ ఉత్తమ గ్రేడ్ సాధిస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకుల సంఘం జాయింట్ సెక్రటరీ ఆచార్య ఎన్. నాగభూషణం, కోశాధికారి ఆచార్య భాస్కర్, ఆచార్య చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ ఓబుల్ రెడ్డి పాల్గొన్నారు.

టీటీడీకి 50 సైకిళ్లు విరాళం

తిరుమల : శ్రీవారికి బుధవారం చెన్నైకి చెందిన మురుగప్ప గ్రూప్ టీఐ సైకిల్స్ ఆఫ్ ఇండియాకు చెందిన సీనియర్ అసోసియేట్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రూ.7 లక్షల విలువైన 50 సైకిళ్ళు విరాళంగా టిటిడి ఛైర్మన్ శ్రీ వైవి సుబ్బారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రంలో టీటీడీ బోర్డు సభ్యులు సౌరబ్, చెన్నై స్థానిక సలహా మండలి అధ్యక్షులు శ్రీ శేఖర్ రెడ్డి, వివో బాల్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు ప్రభాకర్ బాబు, భారతి, అభిషేక్ బాబు పాల్గొన్నారు.

శరవేగంగా తిరుపతి స్టేషన్ ఆధునీకరణ పనులు : జీఎం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి రైల్వే స్టేషన్‌లో రూ.300 కోట్లతో జరుగుతున్న ఆధునీకరణ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. బుధవారం ఆయన స్టేషన్‌ను సందర్శించి నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించారు. దక్షిణం వైపు నూతన ప్రవేశ మార్గం ఏర్పాటుతో ప్రస్తుతం ఉన్న ఉత్తరం వైపున ప్రవేశ ద్వార ఆధునీకరణ పనులు చేపట్టడం వల్ల స్టేషన్ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయి. రాబోయే 40 ఏళ్లలో ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్టేషన్‌ను అత్యున్నతంగా ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను ఈ ఏడాది మే 30న న్యూఢిల్లీకి సంబంధించి మెస్సర్స్ వరింద్రా కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ కంపెనీకి అప్పగించినట్లు తెలిపారు. 2025, ఫిబ్రవరి నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యమని తెలిపారు. రైల్వే ప్రయాణికులకు అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పించేందుకు స్టేషన్ అభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. నిర్ణీత గడువులో పనులు పూర్తయ్యేలా అన్ని స్థాయిల్లో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామన్నారు.



దక్షిణ మధ్య రైల్వే జనరల్

జిఎంతో తిరుపతి ఎంపీ గురుమూర్తి భేటీ

రైల్వేస్టేషన్ సమావేశ మందిరంలో తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైనును కలిశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. తిరుపతి, రేణిగుంట జంక్షన్‌ల మధ్య ఉన్న తిరుచానూరు రైల్వేస్టేషన్‌ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తిరుచానూరు రైల్వేస్టేషన్‌లో ఎక్కువ సంఖ్యలో రైళ్లను నిలిపి తిరుపతి స్టేషన్‌పై రద్దీ తగ్గించవచ్చని చెప్పారు. రేణిగుంట రైల్వే జంక్షన్ స్టేషన్‌కు సమీపంలో ఉన్న రైల్వే బ్రిడ్జి నెం. 171 నుంచి 175 వరకు 1200 మీటర్ల పొడవునా సరైన నీటి పారుదల సౌకర్యం లేదు. రైలుమార్గం పక్కనే ఉన్న నీటి కాలువలో పూడిక పేరుకుపోవడంతో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి నీరు నిలిచిపోతోంన్నారు. రేణిగుంట సంత గేట్ (ఎల్సీ 112) దగ్గర అండర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. కోవిడ్ సమయంలో నిలిపివేసిన రైళ్లను ఇంతవరకు పునరుద్దరించలేదని, తన పార్లమెంట్ పరిధిలోని ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయనకి వివరించారు. వెండోడు రైల్వే స్టేషన్‌లో కోవిడ్‌కు ముందు నిలిపే రైళ్లను ఆపాలని కోరారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా వెస్ట్ రైల్వేస్టేషన్ వద్దనూ నిలపాలని కోరారు.

రైల్వే జిఎంకు ఘన సన్మానం


రైల్వే క్యారేజ్ రిపేర్ షాప్ (సిఆర్ఎస్)తిరుపతి వర్క్ షాప్ ఇన్స్పెక్షన్ నిమిత్తం విచ్చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ను సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ తిరుపతి బ్రాంచ్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు సిఆర్ఎస్ కార్మికుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. వర్క్ షాప్ ఎదురుగా ఉన్న అండర్ పాత్ నిర్మించాలని, ఖాళీలను భర్తీ చేయాలని, క్వార్టర్స్ నిర్మించాలని,రైల్ కళ్యాణ్ కొత్తది కట్టాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సంఘ్ తిరుపతి బ్రాంచ్ వర్కింగ్ ఛైర్మన్ మునెయ్య, మురగ ప్రసాద్, శంకర్ రెడ్డి, నరసింహులుపాల్గొన్నారు.

జగన్‌కు సతీ వియోగం

వెన్నంటి ప్రోత్సహించిన విజయమ్మ
సిపిఎం, ప్రజాసంఘాల నాయకుల నివాళి
నేడు తాడేపల్లిలో అంత్యక్రియలు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

జానపద వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగన్మోన్‌రావు సతీమణి విజయమ్మ (57) బుధవారం మృతిచెందారు. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆమె తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. బుధవారం ఉదయం పరిస్థితి విషమించడంతో మృతిచెందారు. ఆమె మృతదేహాన్ని తిరుపతి సుందరయ్యనగర్‌లోని సిపిఎం కార్యాలయం వద్ద పార్టీ శ్రేయోభిలాషులు, ప్రజాసంఘాల నాయకుల సందర్శన నిమిత్తం రెండు గంటల పాటు ఉంచి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సంతాపసభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ జగన్మోహన్‌రావు ప్రజానాట్యమండలిలో, జానపద వృత్తి కళాకారుల సంఘంలో ఎనలేని సేవ చేస్తున్నారని, ఆయనకు విజయమ్మ అనేక రకాలుగా తోడ్పాటు అందించారన్నారు. పార్టీ సానుభూతిపరులుగా కొనసాగుతూ జగన్మోహన్‌రావుకు కొండంత అండగా ఉండేవారన్నారు. ఆమె లేని లోటు ఆయన కుటుంబానికి తీరని లోటని కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. నివాళులర్పించిన వారిలో టి.సుబ్రమణ్యం, లక్ష్మి, జయంతి, ఒ.వెంకటరమణ, సాయిలక్ష్మి, చిన్నా తదితరులు ఉన్నారు.



నేడు తాడేపల్లిలో అంత్యక్రియలు

జగన్మోహన్‌రావు సొంతూరు గుంటూరు జిల్లా తాడేపల్లికి విజయమ్మ మృతదేహాన్ని అంబులెన్స్‌లో బుధవారం రాత్రికి తరలించారు. గురువారం ఉదయం అంత్యక్రియలు జరగనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

తిరుపతి నుంచి తాడేపల్లికి అంబులెన్స్‌లో తరలిస్తున్న జగన్మోహన్‌రావు సతీమణి విజయమ్మ మృతదేహానికి దారిపొడవున పార్టీ శ్రేణులు నివాళి అర్పించారు. సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి నాయుడుపేట వద్ద పూలమాల వేసి నివాళి అర్పించారు. విజయమ్మ మరణం ఆ కుటుంబంలో తీవ్ర ఆవేదనను మిగిల్చిందన్నారు. కళారంగంలో సేవ చేస్తున్న జగన్మోహన్‌రావుకు ఆమె అన్ని రకాలుగా సహకారం అందించేవారన్నారు. నివాళి అర్పించినవారిలో నాయుడుపేట సిపిఎం నాయకులు ఎస్.ముకుంద, చాపల వెంకటేశ్వర్లు, జెవికెఎస్ జిల్లా అధ్యక్షులు బి.గోపాల్ ఉన్నారు. శ్రీకాళహస్తిలో ఏపీ సీడ్స్ కూడలి వద్ద నాయకులు అంగేరిపుల్లయ్య, వేణు, గంధం మణి, పెనగడం గురవయ్య, కామేష్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు.

కుటుంబమంతా పార్టీకే అంకితం

జగన్మోహన్‌రావు కుటుంబం అంతా పార్టీ అభివృద్ధిలోనే అంకితమయ్యింది. విజయలక్ష్మి 1965, మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు జన్మించారు. ప్రముఖ గాయకులు జగన్మోహన్రావుతో వివాహం జరిగింది. ఏనాడూ కష్టాలని ఆమె బాధపడలేదు. భర్త బుర్రకథను నేర్చుకుంటున్న సమయంలో చీరలు నేసి మరీ కుటుంబాన్ని సాకింది. హైదరాబాద్ నుంచి విజయవాడకు, విజయవాడ నుంచి తిరుపతికి ఎక్కడకు వెళ్లి పనిచేయమని పార్టీ ఆదేశించినా భర్తకంటే ముందుగానే మూటాముల్లు సర్ది భర్తకు వెన్నుదన్నుగా నిలిచింది. సొంత ఇల్లు లేని బాధ ఆమెకు మనస్సులో ఉన్నా బిటిఆర్ కాలనీలో



పార్టీ ఆఫీసులో, తిరుపతి సిపిఎం కార్యాలయంలోనే ఏళ్ల తరబడి వీరి కుటుంబం ఉంటూ వచ్చింది. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. పెద్ద కుమారుడు రవి హైదరాబాదులో 'నవ తెలంగాణా'లో పనిచేస్తున్నారు. రెండో కుమారుడు తులసీరామ్ సైతం విజయవాడ 'ప్రజాశక్తి' కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. కుమార్తె అనిత భర్త ఇటీవల మృతిచెందడంతో తల్లిదండ్రులతోనే తిరుపతిలో ఉంటున్నారు. ఏనాడూ తనతో గొడవ పడలేదని, వెన్నంటి నిలిచి నా విజయానికి 'ఆ తల్లి' కారణమయ్యిందని జగన్మోహన్‌రావు కన్నీరుమున్నీరయ్యారు.

సర్పంచుల శంఖారావాన్ని అడ్డుకోవడం సబబు కాదు

పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు బాబు రాజేంద్రప్రసాద్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్రంలోని 12,918 గ్రామ పంచాయతీల అభివద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 2018-2022 ఆర్థిక సంవత్సరాలకు గాను 8660 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం తన సొంత ప్రయోజనాలకు, పథకాలకు మళ్ళించడం జరిగిందని, ఆ వెనక్కు తీసుకున్న నిధులను తిరిగి సర్పంచుల ఖాతాల్లో జమ చేయడానికి గ్రామాభివద్ధికి పంచాయతీరాజ్ శంఖారావం కార్యక్రమం చేపట్టామని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చాంబర్ అధ్యక్షులు వైవి బాబు రాజేంద్రప్రసాద్ తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ శంఖారావ కార్యక్రమానికి తిరుమల శ్రీవారి ఆశీస్సులు కోసం ఒక హిందువుగా తాము కాలినడకన వెళుతుంటే పోలీసులు దౌర్జన్యంగా అడ్డుకొని పోలీస్ స్టేషన్లో ఉంచటం సబబేనా అని ప్రశ్నించారు. పోలీసులు ఎన్ని ఎత్తుగడలు వేసిన తమలో కొంతమంది సర్పంచులుగా ఉన్నవారు తిరుమల శ్రీవారి



దర్శనం చేసుకుని సమస్యలను శ్రీవారికి నివేదించడం జరిగిందన్నారు. పార్టీలకతీతంగా గ్రామాల్లో సర్పంచుల పాలక మండళ్లుగా ఏర్పడ్డామని, తమని ఏ రాజకీయ పార్టీతో కలిపి ప్రచారం చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు సర్పంచులుగా ,ఎంపీటీసీ సభ్యులుగా ఎంపికైన వారికి గౌరవ వేతనం 15వేల రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీ చాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, మునిరెడ్డి, బుర్ర నాగరాజు, ప్రతాపరెడ్డి, కొండారెడ్డి, శ్రీనివాస యాదవ్, నాగేందర్, మునేష్, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

నిరుద్యోగులకు 'ఒక అవకాశం' ఇవ్వండి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్న తరుణంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పోలీసు శాఖ ద్వారా ఎస్ఐ, కానిస్టేబుల్, హెూంగార్డు పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసిందని, దీన్ని స్వాగతిస్తున్నామని, కానీ 2018లో విడుదల చేసిన నోటిఫికేషన్లో ఏ వయస్సును ప్రతిపాదికగా తీసుకున్నారో అదే నిబంధనను ఇప్పుడు కూడా అనుసరించడంతో తాము నిరుద్యోగులుగా మిగిలిపోయే ప్రమాదం ఉందని తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాలకు సంబంధించిన నిరుద్యోగ యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిరుద్యోగ యువకులు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి కూడా తెలంగాణ రాష్ట్రం తరహాలోని ఇక్కడ నిరుద్యోగులు కూడా ఉద్యోగులుగా మారడానికి ఐదు సంవత్సరాల వయో పరిమితి ఉండేలా ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలకు వినతి కూడా ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, వంశీ, దేవా, రాజశేఖర్, లోకేష్, చిరంజీవి, ప్రదీప్, హరి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

ప్రజాశక్తి - దొరవారిసత్రం : మండల పరిధిలోని వేములబాక గ్రామ పరిధిలో ఉన్న ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎస్‌జీటీ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ డిప్యూటేషన్ పై ఆనేపూడి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న పి.వరదరామయ్య అను ఉపాధ్యాయుడిపై బుధవారం తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ సస్పెండ్ చేస్తున్నట్లుగా మండల విద్యాశాఖ అధికారులకు పంపారు. ఈ మేరకు వరదరామయ్య అను ఉపాధ్యాయుని సస్పెండ్ పత్రాలను ఎంఈఓ మస్తానయ్య జారీ చేశారు. వివరాలకు ఉపాధ్యాయుడు పాఠశాలలోని బాలికలపై అసభ్యకరంగా ప్రవర్తించడం లాంటి పనులు చేయడం వలన పిల్లల తల్లిదండ్రులు, మండల శాఖ అధికారులు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా అధికారులు ఉపాధ్యాయుని సస్పెండ్ చేసినట్లు ఎంఈఓ తెలియజేశారు.

'తుడ' నిధులతో అభివృద్ధి పనులు



ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: స్థానిక రంగన్నగారిగడ్డ పంచాయతీలో తుడ నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎంపిపి యుగంధర్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రూ.8.06 లక్షలతో ఆర్‌ఓ ప్లాంటు, ఐదు లక్షలతో తాగునీటి బోరు, పైపులైన్లు, రూ.7 లక్షలతో హరిజనవాడకు ధ్యాన మందిరం, జగనన్న సమావేశ మందిర నిర్మాణం కోసం 21.5 లక్షలు, రచ్చబండకు 10.5 లక్షలు ఎమ్మెల్యే చెవిరెడ్డి కృషితో పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యుగంధర్ రెడ్డితో పాటు రంగన్నగారిగడ్డ ఉపసర్పంచ్ కిషోర్ రెడ్డి కోటపల్లి ఎంపీటీసీ, నిర్మల సుబ్రహ్మణ్యం, పార్టీ డివిజన్ అధ్యక్షుడు అక్బర్ పఠాన్, ఆర్ డబ్ల్యు యస్ ఏఈ శిల్పారెడ్డి, నాయకులు బాల, ముబారక్ అలి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

జగన్‌కు ముక్కంటి ప్రసాదాలు



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి స్థానిక రేణిగుంట విమానాశ్రయంలో వైసిపి నేత, ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్డ తంగాళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి ముక్కంటి ప్రసాదాలు అందజేశారు. బుధవారం అన్నమయ్య జిల్లా మదనపల్లెలో జరిగిన జగనన్న విద్యాదీవెన కార్యక్రమానికి వెళ్తూ జగన్ రేణిగుంట విమానాశ్రయం రాగా వడ్డతంగాళ్ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అదేవిధంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి శేషవస్త్రంతో సన్మానించి, ప్రసాదాలు ఇచ్చారు. వైసిపి బలోపేతానికి కృషి చేయాలని బాలాజీ ప్రసాద్ రెడ్డికి ముఖ్యమంత్రి జగన్ సూచించారు.

ఘనంగా వేమసాని జన్మదిన వేడుకలు



ప్రజాశక్తి -దొరవారిసత్రం : మండల కేంద్రంలో బుధవారం తెలుగుదేశం పార్టీ దొరవారి సత్రం మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు వేమసాని శ్రీనివాసులు నాయుడు 55వ జన్మదిన వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జకరయ్య నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షఫీర్లు కలిసి ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి పలికి అన్నిరకాల కేకును కట్ చేయించారు. అనంతరం ఈ కేకును తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులకు పంచిపెట్టారు. ఇదే క్రమంలో తన స్వగ్రామమైన సింగనాలపాడు గ్రామంలో యువకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి వేమసాని శ్రీనివాసులు నాయుడు జన్మదిన వేడుకను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో ప్రత్యేక నైట్ స్కై అబ్జర్వేషన్

ప్రజాశక్తి - క్యాంపస్ : పిల్లలు-సాధారణ సందర్శకుల ప్రయోజనం కోసం తిరుపతిలోని ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో ఈనెల ఒకటో తేదీ గురువారం సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు ప్రత్యేక నైట్ స్కై అబ్జర్వేషన్‌ను నిర్వహిస్తున్నారని ఎడ్యుకేషన్ ఆఫీసర్ పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. భూమి సూర్యుని చుట్టూ మరో పరిభ్రమ పూర్తి చేయబోతోంది.. నూతన సంవత్సరం ప్రారంభానికి గుర్తుగా వీక్షకులు, ఔత్సాహిక ఖగోళ శాస్త్రవేత్తలు ముఖ్యంగా పాఠశాల పిల్లలు టెలిస్కోప్ ద్వారా చంద్రుడు, ఇతర ఖగోళ గ్రహాలను చూసేందుకు.. వాటిని అర్థం చేసుకునేందుకు గొప్ప అవకాశాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. వీటిని వీక్షించడానికి.. రాత్రిపూట ఆకాశాన్ని ఆస్వాదించడానికి కేంద్రం ప్రత్యేక టెలిస్కోప్స్.. బైనాక్యులర్లను కలిగి ఉందని.. ఆసక్తిగల సందర్శకులు సాయంత్రం 6 గంటలకు కేంద్రానికి చేరుకుని రూ.10 టికెట్ కొనుగోలు చేసుకోవాలని తెలిపారు.

సబ్సిడీపై మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి-తొట్టంబేడు : మండలంలోని రౌతుసూరమాల గ్రీన్ ప్యానెల్ పరిశ్రమ పరిసర గ్రామాల రైతులకు జామాయిల్, తైలం మొక్కలు ఉచితంగా, సబ్సిడీ పద్ధతిపై పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు వారు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రౌతుసూరమాల పరిసర ప్రజలందరికీ గ్రీన్‌ప్యానెల్ మేనేజిమెంటు టెక్నికల్ పరిజ్ఞానంతో బీడు, బంజరు, ఇసుక, ఎర్రనేలల్లో సునాయాసంగా పెరిగే క్లోనింగ్ పద్ధతి ద్వారా ఉత్పత్తి చేసిన కాండం నిటారుగా పక్క కొమ్మ లేకుండా అతి తక్కువ పెట్టుబడితో ఎక్కువ కలప దిగుబడినిచ్చే నీలగిరి మొక్కలను పంపిణీ చేస్తామన్నారు. పరిశ్రమ నుంచి ఐదు కిలోమీటర్ల పరిధి దాటిన రైతులందరికీ సబ్సిడీ పద్ధతిలో ఇస్తామన్నారు. పరిశ్రమ నుంచి ఐదు కిలోమీటర్ల లోపు ఉన్న రైతులందరికీ ఉచితంగా ఈ మొక్కలు ఇస్తామని వారు పేర్కొన్నారు. పరిశ్రమ నుంచి 100 కి.మీ పరిధిలో ఉన్న గ్రీన్ ప్యానెల్ మేనేజిమెంట్ మద్దతుతో ఖాళీగా ఉన్న వ్యవసాయ భూములను సాగులోకి తీసుకురావడం ద్వారా కుటుంబాలకు ఆదాయంలో గ్రీన్ ప్యానెల్ ఫారెస్ట్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. వివరాలకు 9100888676 ఫోన్ నంబరులో సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రాజ్యాంగ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని స్థానిక మెయిన్ స్కూల్ లో మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రాథమిక హక్కు, విధులు, భారత రాజ్యాంగంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం ఆచారి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా రహదారులు..!

- బురదమయంతో ప్రయాణికుల ఇక్కట్లు
- దుస్థితిలో సిమెంటు రోడ్లు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని నేతాజీ రోడ్డులో సిమెంటు రోడ్డుపై గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. సత్యవేడు నుంచి వరదయ్యపాలెం మార్గం వైపు గతంలో నిర్మించిన సిమెంటు రోడ్డు కాంక్రీట్.. కంకర లేచిపోవడంతో గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల సత్యవేడు మార్గం వైపు వస్తున్న వాహనాల సంఖ్య భారీ స్థాయిలో పెరిగిన నేపథ్యంలో సిమెంట్ రోడ్లు సైతం ధ్వంసమయ్యే పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో పట్టణంలోని గోపి హోటల్ ఎదురుగా సిమెంట్ రోడ్డు గుంతల మయంగా మారింది. ఇక్కడ సిమెంట్ రోడ్డుపై గత ఏడాదిగా గుంతలు దర్శనమిస్తున్నా సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇకనైనా అది కారులు స్పందించి చర్యలు తీసుకోవాల్సి ఉంది.



సత్యవేడులో సిమెంటు రోడ్ల దుస్థితి

ప్రజలు ఆర్ అండ్ బీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ప్రజలు కోరుతున్నారు. రోజూ పనుల నిమిత్తం కోట బజారుకు వెళ్లాలంటే ప్రయాణికులు భయ భ్రాంతులకు గుర వుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

చిన్నపాటి వర్షాలకే రోడ్ల దుస్థితి

కోట: కోట మండలంలోని కోట క్రాస్ రోడ్డు నుంచి కోట బజారు వరకు రోడ్లు పరిస్థితి దారుణంగా మారింది. చిన్నపాటి వర్షాలకే కోట పట్టణంలోని పలుచోట్ల రోడ్లు గుంతలమయంగా మారు తున్నాయి. గుంతల్లో నీరు చేరడం తో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గుంతల మైన రోడ్లకు మరమ్మతులు చేయాలని



కోటలో బురదమయంగా రోడ్లు

ఉన్నత లక్ష్యాలను చేరుకోడానికి కృషి చేయాలి

ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి


ప్రజాశక్తి- పుత్తూరు టౌన్: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేయాలని పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నత విద్య శాఖ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన విద్యార్థుల శిక్షణ కార్యక్రమం పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశానికి పుత్తూరు పరిసర ప్రాంతాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌లు అతిధులుగా విచ్చేశారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ మొదటి సంవత్సరం నుంచి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని తదనుగుణంగా కష్టించాలని కోరారు. ఈ సభల్లో తిరుపతి ఇంటర్మీడియట్ విద్య ఆర్ఐఓ గోపాలకృష్ణారెడ్డి, ఇంటర్మీడియట్ వృత్తి విద్యా అధికారి స్వర్ణలత, పుత్తూరు ప్రభుత్వ బాలిక కళాశాల ప్రిన్సిపాల్ రఘుపతి, పిచ్చాటూరు ప్రిన్సిపాల్ శ్రీధర్, వడమాలపేట



సమావేశంలో ప్రసంగిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి

ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యం, కార్వేటినగరం ప్రిన్సిపాల్ బాలసుబ్రమణ్యం రాజు, పుత్తూరు ఎస్సారెస్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అపరంజి, చంద్రగిరి ప్రిన్సిపాల్ ప్రజానాల. పుత్తూరు గోపాలకృష్ణ పురం ప్రిన్సిపాల్ సుమిత్ర దేవి, జూనియర్ కళాశాల లెక్చరర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.రవి. వీరయ్య డిగ్రీ కళాశాల అధ్యాపకులు విద్యార్థులుగా పాల్గొన్నారు.

నవరత్నాలు..పేదల బతుకుల్లో వెలుగులు



ప్రజాశక్తి -శ్రీకాళహస్తి/రేణిగుంట: వైసీపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'నవరత్నాల పథకాలు' పేదల బతుకుల్లో వెలుగులు పూయిస్తున్నాయని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రేణిగుంట మండలం తూకివాకం పంచాయతీ ఎర్రమరెడ్డిపాలెంలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గడపగడపకూ వెళ్లి జగన్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, సంక్షేమ పాలనను గ్రామస్తులకు విశదీకరించారు. ఎన్నికల హామీల్లో భాగంగా దేశంలో నూటికి తొంబై తొమ్మిది శాతం హామీలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో అభ్యర్థిని కాకుండా అభివృద్ధిని, జగన్మోహన్ రెడ్డిని చూసి ఓటెయ్యాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎర్రమరెడ్డిపాలెం వాసుల సమస్యలు తెలుసుకుని సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తూకివాకం సర్పంచ్ మునిశేఖర్ రెడ్డి, ముత్తా రాయల్, విశ్వనాధ యాదవ్, సుజాత, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే వడమాలపేట అభివృద్ధి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: సమష్టి కృషితోనే వడమాలపేట అభివృద్ధి సాధ్యమని.. మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పలు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎంపీపీ విజయలక్ష్మి సూచించారు. బుధవారం వడమాలపేట మండల పరిషత్తు కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయాల్లోనే ప్రజల సమస్యలకు పరిష్కారం అవుతున్నాయని.. అర్హులందరికీ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా పర్యవేక్షణ ఉండాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొస్తున్న పథకాలతో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరుతోందని.. ప్రధానంగా గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక పర్యవేక్షణ అవసరమన్నారు. ఎస్వీ పురం అండర్ బ్రిడ్జి వద్ద నీరు నిలవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని.. పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మండలస్థాయి అధికారులు తమశాఖ ప్రగతి వివరాలను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరుణ, తహసీల్దారు రోశయ్య, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, ఎంపీటీసీలు సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




లబ్ధిదారులకు భూపట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చిల్లకూరు: చిల్లకూరు రెవెన్యూ కార్యాలయం ప్రాంగణంలో బుధవారం నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే వరప్రసాద్ చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు. ఆర్డీవో కిరణ్‌కుమార్, తహసీల్దారు స్వర్ణలత ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న పరిపాలన.. ప్రజా సంక్షేమ పథకాలను తమిళనాడు, కర్ణాటక, కేరళ, పాండిచ్చేరి రాష్ట్రాల్లోనూ అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు. విద్యతోనే దేశం అభివృద్ధి చెందుతుందని.. ఇందుకోసమే పేదవారు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ప్రభుత్వం ప్రత్యేక పథకాలను తీసుకొచ్చిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసి రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారని విమర్శించారు.

తమను ఆదుకోవాలని ఎమ్మెల్యేకు రైతుల వినతి

తమను ఆదుకోవాలని కోరుతూ బుధవారం గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్‌కు మామిడి రైతులు వినతిపత్రం అందించారు. తాము 70 సంవత్సరాల నుంచి జీడి మామిడి, జామాయిల్ పెంచుకుంటూ జీవనం చేస్తున్నామని.. ప్రస్తుతం సదరు భూమిలో వేరుశనగ పంట వేసుకున్నామని తెలిపారు. 1980 లో రైతులకు ప్రభుత్వం అందించిన డీకేటీ పట్టాలు మంజూరు చేసిందని.. సుమారు 100 మంది రైతులకు పట్టాలు ఇచ్చారన్నారు. అయితే ప్రస్తుతం పొలాలను మైనింగ్ యజమానులకు లైసెన్స్ ఇచ్చారని.. వాటిని నిలుపుదల చేయాలని రైతులు వాపోయారు. పరిశీలించి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు వెంకటేశ్వర్లు, జయరామయ్య, వేణు, మస్తానయ్య, మల్లికార్జున్, మహేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతి అందజేస్తున్న మామిడి రైతులు

స్మశాన సమస్యలేని మండలంగా పిచ్చాటూరు అభివృద్ధి

ప్రజాశక్తి -పిచ్చాటూరు: మండలంలో ప్రత్యేకంగా శ్మశానం ఏర్పాటు చేయుటకు రెవిన్యూ శాఖలో కొందరు అధికారులను ప్రత్యేకంగా నియమించి శ్మశాన సమస్యలేని మండలంగా పిచ్చాటూరు మండలాన్ని అభివృద్ధి చేస్తానని తహశీల్దార్ మధుసూదన్ రావు అన్నారు. బుధవారం సాధారణ మండల సర్వసభ సమావేశం ఎంపీపీ రేఖ హరిచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. సమావేశం ఎంపీడీవో శ్రీనివాసులు ప్రారంభించాలని ఎంపీపీ రేఖ కోరగా ఎంపీడీవో వివిధ శాఖల వారీగా అధికారం ప్రసంగించవలసిందిగా తెలియజేశారు. అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కల్పిస్తున్న సేవా కార్యక్రమాలను మండల సమావేశంలో తెలిపారు. ఎంపీపీ రేఖ హరిచంద్ర రెడ్డి మాట్లాడుతూ సర్వసభ సమావేశానికి సమయం పాలన పాటించలేని అధికారులపై ఎంపీడీవో చర్యలు తీసుకోవాలని కోరారు. పిచ్చా టూరు మండలానికి స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సహాయ సహకారం అందిస్తుంటే పనులు మాత్రం నత్తనడకగా సాగుతున్నాయని వ్యక్తం చేశారు.ఎంపిటిసి రమేష్ రాజు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు రైతులకు అందించే విధంగా కృషి చేయాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు హరిచంద్ర రెడ్డి, జడ్పిటిసి విష్ణు ప్రియ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు,ఎంఈఓ హేమమాలిని, డాక్టర్ గాయత్రి, ఏపీఎం వనిత, అధికారులు ప్రజా ప్రజలు పాల్గొన్నారు.





కొణతనేరిలో ఆర్వోప్లాంట్‌కి స్థల సమీకరణ

ప్రజాశక్తి-తొట్టంబేడు : మండలంలోని కొణతనేరి దళితవాడలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి సహకారంతో త్వరలో మినరల్ వాటర్ ప్లాంటు ఏర్పాటు చేయనున్నారు. కొణతనేరి సర్పంచ్ గాలి బాలాజీనాయుడు ఆధ్వర్యంలో దాతలైన కజారియా పరిశ్రమ జీఎం (హెచ్ ఆర్), వీఆర్వో శ్రీనివాసులు స్థల సేకరణ చేశారన్నారు. దీంతో సమస్య ఒక కొలిక్కి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హరి నాయుడు, ఎంపీటీసీ జనమాల కాంతమ్మ పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని.. కళ్లకలక వచ్చిన విద్యార్థులను ఐదు రోజుల పాటు హోమ్ ఐసోలేషన్‌లో ఉంచాలని ఎంఈవో రవీంద్రనాథ్ సూచించారు. కళ్ల కలక సోకిన విద్యార్థులను పాఠశాల, వసతి గృహాల నుంచి పంపాలని.. విద్యార్థులందరికీ సోకే అవకాశం ఉన్నందున ఒకరి కారణంగా పాఠశాల మొత్తం ఇబ్బందులు పడటం పద్ధతి కాదని తెలిపారు. చిన్న పిల్లల విషయంలో ఎలాంటి పొరపాట్లు చేసినా సహించేది లేదని హెచ్చరించారు.

కార్మికులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కోట మండలంలోని శ్రీషిరిడి అక్షయ సేవా సమితి నిర్వాహకులు అల్లం. రమణయ్య ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా ముత్తుకూరు గ్రామస్తులు డాక్టర్ ప్రభాకర్ రావు దంపతుల దాతృత్వంతో బుధవారం కోట పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుగంగ ప్రాజెక్టు ఇంజనీర్ పనబాక రాజ శేఖర్, నిర్వాహకులు అల్లం.రమణయ్య ఉన్నారు.

ప్రశాంతంగా మండల మీట్

ప్రజాశక్తి- కేవిబిపురం: మండలంలోని బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ మునిలక్ష్మీ నందకుమార్ ఆధ్వర్యంలో మండల మీట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ గవర్ల కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పంచాయతీలోనూ తాగునీటి సమస్య లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత స్థానిక సర్పంచులు, అధికారులపై ఉందన్నారు. అనంతరం అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వారి వారి శాఖల తరపున అమలు పరుస్తున్న వివిధ ఆర్థిక, సామాజిక పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు

సంఘాల అభివృద్ధికి సహకారం

ప్రజాశక్తి-రేణిగుంట: పొదుపు సంఘాల అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకారం అందించాలని ప్రాజెక్టు అధికారి వెంకటేశులు తెలిపారు. బుధవారం కరకంబాడిలోని ఇందిరానగర్‌లో పొదుపు సంఘాల ఆడిట్ జరిగింది. క్లస్టర్‌లోని 55 సంఘాలు, 698 మంది సభ్యులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి సంఘాన్ని పారదర్శకంగా ఆడిట్ చేసి సంఘాల లెక్కలు సరిచూడటం జరుగుతుందన్నారు. సిబ్బంది ప్రకాష్, వెంకట కుమార్, నాగమణి, ఇందుమతి, జ్యోతి, గౌతమి, స్వాతి, శంకరయ్య, క్లస్టర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పాఠశాల అభివద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని.. ప్రధానోపాధ్యాయులు వెంకమరాజు తెలిపారు. బుధవారం వడమాలపేట మండలం గంధపు హరిజనవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ సుప్రజ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున పాఠశాలలో చేపడుతున్న నాడు-నేడు పనులతో పాఠశాలలో రూపురేఖలు మారుతున్నాయని తెలిపారు. తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

టీడీపీ నూతన ఇన్‌ఛార్జిగా మాజీ ఎమ్మెల్యే హేమలత

ప్రజాశక్తి-బివిఎన్‌కండ్రిగ :మండలంలోని స్థానిక రామానాయుడు రైస్ మిల్ దగ్గర తెలుగుదేశం పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశానికి సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి నూతనంగా ఎన్నికైన మాజీ ఎమ్మెల్యే హేమలతను బివిఎన్‌కండ్రిగ తెలుగుదేశం పరిశీలకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు బుచ్చినాయుడు కండ్రిగ తెలుగుదేశం మండల ప్రెసిడెంట్ సుధాకర్ నాయుడు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మనోహర్ నాయుడు, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ కన్నయ్య నాయుడు, భాస్కర్ రవి నాయుడు, మధు నాయుడు, కుంభాకం వెంకట కృష్ణయ్య, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



క్రైం న్యూస్

ఈతకు వెళ్లిన బాలుడు మృతి

ప్రజాశక్తి -పిచ్చాటూరు: ఈతకెళ్లి బాలుడు మృతి చెందిన సంఘటన బుధవారం మండలంలోని రామాపురం పంచాయతీలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... రామాపురం పంచాయతీ ఎస్టీ కాలనీకి చెందిన సిద్దయ్య వెలియమ్మ కుమారుడు నాగరాజు (9) చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. రామాపురం ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్నాడు. మంగళవారం పాఠశాల ముగిసిన తర్వాత ఇంటికి చేరకపోవడంతో తల్లితండ్రులు బంధువులు స్నేహితులు ఇంటివద్ద వెతికినా కనిపించకపోవడంతో ఆందోళన చెందారు. బుధవారం ఉదయం రామాపురం చెరువులో బాలుడి మృతదేహాన్ని స్థానికులు గుర్తించడంతో హుటాహుటిన గ్రామంలో యువకులు చెరువులో దిగి మృతదేహాన్ని బయట తీశారు. బాలుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు దిగ్భ్రాంతికి గురయ్యారు. రామాపురం ఎస్టీకాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాలుడు మృతిపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం.

బాధిత కుటుంబానికి సుమన్ ఆర్థిక సాయం

రామాపురంలో ఈతకు వెళ్లి మరణించిన విద్యార్థి నాగరాజు కుటుంబ సభ్యులకు జెడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. బుధవారం మధ్యాహ్నం రామాపురం సర్పంచ్ సుమతి ద్వారా ఈ ఆర్థిక సాయాన్ని అందజేశారు. విద్యార్థి కుటుంబ సభ్యులకు సుమన్ తన ప్రగాఢ సంతపాన్ని తెలియజేశారు.

పౌర హక్కులపై అవగాహన అవసరం

తహశీల్దారు అజ్మతుల్లాఖాన్



ప్రజాశక్తి -బాలాయపల్లి : పౌర హక్కులపై అవగాహన అవసరమని తహశీల్దారు అజ్మతుల్లఖాన్ పేర్కొన్నారు. బుధవారం మండతలంలోని మన్నారు మిట్ట గ్రామంలో సివిల్ రైట్స్‌డే" కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 30వ తేదీ రాజ్యాంగం ప్రసాదించిన చట్టాలు, పౌర హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో పొలాలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే పెద్దమనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలని, లేదా గవర్నమెంట్ సర్వేకి సచివాలయంలో చలానా కట్టి సర్వే చేయించుకుని పొలాల సరిహద్దు సమస్యలను శాశ్వత పరిష్కారం చేసుకోవాలని గ్రామస్తులకు తెలిపారు. అనంతరం ఎంపీడీఓ మాట్లాడుతూ కాలనీ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకు వెళ్ళి వెంటనే పరిష్కారమార్గం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు గ్రామంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతున్నారని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ సుధాకర్ రెడ్డి, పోలీసులు, విఆర్ఓ ఆదిశేషయ్య, ఆర్ఐ పూర్ణ, మండలశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


కార్యకర్తలకు సుధీర్ పరామర్శ



ప్రజాశక్తి -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇటీవల మృతి చెందిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలను ఆ పార్టీ నియోజకవర్గ ఇన్ఛార్జి బొజ్జల సుధీర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. కార్యకర్తలు మరణించిన సమయంలో స్థానికంగా అందుబాటులో లేని కారణంగా ఆలస్యంగా పరామర్శకు వచ్చినట్లు ఆయన చెప్పారు. మృతి చెందిన ప్రతి కార్యకర్త కుటుంబానికి బొజ్జల కుటుంబం, తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తానున్నానన్న సంగతి మర్చిపోవద్దని సూచించారు. పట్టణాధ్యక్షుడు గంగాల విజయ్ కుమార్ నాయుడు, పోలూరు శ్రీనివాసులురెడ్డితదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు: మండలంలోని సాంబయ్యపాళెంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ నేత రత్నమ్మ కుటుంబ సభ్యులను బుధవారం ఆ పార్టీ నియోజవర్గ ఇన్‌ఛార్జి బొజ్జల సుధీర్ రెడ్డి పరామర్శించారు. రత్నమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రత్నమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు గాలి మురళీనాయుడు, చిట్టెమ్మ, బాలాజీ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌బికెఆర్ఐఎస్‌టిలో ప్రాంగణ ఎంపికలు



ప్రజాశక్తి- కోట: మండలంలోని విద్యానగర్‌లో ఉన్న స్థానిక నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గుంటూరుకు చెందిన డెవలప్ ట్రీస్ అనే సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు సంస్థ ప్రాంగణ ఎంపికలను నిర్వహించారు. ఈ ప్రాంగణ ఎంపికలకు కంపెనీ సీఈవో దగ్గుపాటి శ్రావణ్, అతని బృందం కళాశాలకు విచ్చేశారు. మొట్టమొదటిగా కంపెనీ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా వారు కంపెనీ గురించి మాట్లాడుతూ 2020 సంవత్సరంలో గుంటూరులో కంపెనీని ప్రారంభించినట్లు, తమ కంపెనీలో 145 మంది సాఫ్ట్వేర్ ఇంజనీర్లు పనిచేస్తున్నట్లు, వీరిలో కొంతమంది వేరే దేశాలలో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంగణ ఎంపికలకు మొత్తం 314 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరికి మొట్టమొదటగా ఆన్లైన్ పరీక్షలు నిర్వహించగా అందులో 125 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. అనంతరం బృంద పరీక్ష నిర్వహించి, అందులో కూడా 59 మంది విద్యార్థులను ఎంపిక చేసి అనంతరం టెక్నికల్ ఇంటర్వ్యూను నిర్వహించగా అందులో 45 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం రూ.3.5 లక్షలు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి, ప్రాంగణ ఎంపికల అధికారి డాక్టర్ కిషంధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌జిఎస్ కళాశాలకు న్యాక్ ఎ గ్రేడ్

టీటీడీ ఛైర్మన్, ఈవో ద్వారా పత్రాలు అందుకున్న ప్రిన్సిపాల్

ప్రజాశక్తి- క్యాంపస్: టీటీడీ ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీగోవింద రాజ స్వామి జూనియర్ కళాశాలకు న్యాక్ ఎ గ్రేడ్ గుర్తింపు లభించింది. ఇటీవల కళాశాలను సందర్శించిన న్యాక్ కమిటీ ఈ మేరకు పత్రాలను టీటీడీకి పంపింది. బుధవారం రాత్రి తిరుమల అన్నమయ్య భవనంలో టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డి ద్వారా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఈ సర్టిఫికెట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్, ఈవో టీటీడీ జేఈవో (విద్య, వైద్యం) సదా భార్గవి, కళాశాల అధ్యాపకులను అభినందించారు. డి ఈవో భాస్కర్ రెడ్డి, డిప్యూటి ఈవో గోవింద రాజన్ పాల్గొన్నారు.

